క్లుప్తంగా

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ


చెక్కులు అందజేస్తున్న అధికారులు

సాక్షి ఎఫెక్ట్

తంగళ్లపల్లి: మండలంలోని పలు గ్రామాలకు చెందిన 45 మంది కల్యాణలక్ష్మి పథకం లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి చెక్కులు మంజూరైనా చెక్కుల పంపిణీ జరగడం లేదని 'చెక్కుల పంపిణీ ఎన్నడు?' అనే శీర్షికతో 'సాక్షి' కథనానికి స్పందించిన అధికారులు మండల కేంద్రంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ పడిగెల మానస, సర్పంచ్ అంకారపు అనిత, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, ఏఎంసీ చైర్‌పర్సన్ పూసపెల్లి సరస్వతి, నాయకులు పడిగెల రాజు, హమీద్, సద్ద శోభ, నులుగొండ శ్రీనివాస్, అనిల్ పాల్గొన్నారు.

రైతుల కోసం పీఏసీఎస్‌లో లాకర్ సౌకర్యం


లాకర్ ప్రారంభిస్తున్న చైర్మన్ తిరుపతిరెడ్డి

వేములవాడఅర్బన్: వేములవాడ పట్టణంలోని పీఏసీఎస్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన లాకర్ సౌకర్యాన్ని సింగిల్‌విండో చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లాకర్లను రైతులు వినియోగించుకోవాలని కోరారు. 46 లాకర్లను ఏర్పాటు చేశామని, అద్దె విధానంలో రైతులు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ లక్ష్మీకాంతరావు, డైరెక్టర్లు, కేడీసీసీ బ్యాంకు మేనేజర్ గుంటి సాయికుమార్, ఫీల్డ్ ఆఫీసర్ అరుణ్‌కుమార్, సీఈవో లక్ష్మయ్య పాల్గొన్నారు.

మిడ్‌డే మీల్స్ కార్మికుల సమ్మె నోటీసు


తహసీల్దార్‌కు సమ్మె నోటీస్ ఇస్తున్న కార్మికులు

బోయినపల్లి: మండలంలోని మధ్యాహ్న భోజన కార్మికులు తహసీల్దార్ పుష్పలతకు శుక్రవారం సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మధ్యాహ్న భోజన విభాగం జిల్లా కార్యదర్శి గురజాల శ్రీధర్ మాట్లాడారు. ప్రభుత్వం కనీస వేతనం రూ.15 వేలు చెల్లించాలని, మధ్యాహ్న భోజనం వేతన చెల్లింపులకు, కొత్త మెనూలకు సంబంధించిన బడ్జెట్ విడుదల చేయాలని కోరారు. వంటషెడ్లు నిర్మించి ఇవ్వాలని, వంట పాత్రలు, కాటన్ వస్త్రాలు అందించాలని డిమాండ్ చేశారు. కార్మికులు శ్రీపతి రాజేశ్, నిహారిక, అమినాబీ పాల్గొన్నారు.

మేనిఫెస్టోలో అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత


శ్రీధర్‌బాబుకు వినతిపత్రం ఇస్తున్న సంగీతం శ్రీనివాస్, చీటి ఉమేశ్‌రావు

సిరిసిల్లటౌన్: అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీ మేరకు వారి ఉద్యోగ భద్రత కల్పించే అంశాన్ని పార్టీ మేనిఫెస్టోలో చేర్చాలని కాంగ్రెస్ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ అఖ్మతుల్లా హుస్సేన్, పీసీసీ కార్యవర్గ సభ్యుడు సంగీతం శ్రీనివాస్, రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి ఉమేశ్‌రావు కోరారు. పీసీసీ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతోపాటు కమిటీ సభ్యులను హైదరాబాద్‌లో కలిసి మాట్లాడారు. సిరిసిల్ల పవర్‌లూం పరిశ్రమ పురోభివృద్ధికి యారన్ డిపో ఏర్పాటుతోపాటు 500 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అంశాన్ని చేర్చాలని కోరారు.

నైపుణ్య శిక్షణతో ఉపాధి

ఎల్లారెడ్డిపేట: విద్యార్థులకు నైపుణ్య శిక్షణతో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని ప్రతిమ ఫౌండేషన్ ఆర్గనైజర్ వెంకటలక్ష్మి అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో శుక్రవారం నిర్వహించిన విద్యార్థుల అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. జీఎమ్మార్, టాటా స్ట్రైవ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 90 రోజులపాటు ఉచితశిక్షణ, భోజన వసతి కల్పించి అర్హులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు చెప్పారు. 18 నుంచి 35 ఏళ్లలోపు వారు అర్హులని పేర్కొన్నారు. బ్యాంకింగ్, నర్సింగ్, ఏసీ టెక్నీషియన్, సోలార్ టెక్నీషియన్, కుట్టు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు 70138 82822లో సంప్రదించాలని కోరారు. ఎంపీటీసీ పందిర్ల నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

వినాయకా.. సెలవిక


సిరిసిల్లలో నిమజ్జన ఉత్సవాలు

సిరిసిల్లటౌన్/సిరిసిల్లక్రైం/గంభీరావుపేట/ఎల్లారెడ్డిపేట/ముస్తాబాద్/బోయినపల్లి: జిల్లా ప్రజలు వినాయకునికి ఘనంగా వీడ్కోలు పలికారు. మూడు రోజులుగా జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న గణేశ్ నిమజ్జనోత్సవాలు శుక్రవారం సాయంత్రంతో ప్రశాంతంగా ముగిశాయి. జిల్లా కేంద్రంలో భారీ వినాయక ప్రతిమల నిమజ్జనం ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు ఊపిరిపీల్చుకున్నారు. రాత్రివేళలో మానేరు పరివాహక ప్రాంతానికి ఎవరూ రాకూడదని మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ కోరారు. పోలీస్ అధికారులు, డిస్ట్రిక్ట్‌గార్డులు, పోలీసులు నిమజ్జనానికి తరలివస్తున్న ట్రాక్టర్ల వద్ద హల్‌చల్ చేశారు. మైకుల కనెక్షన్లను తొలగించారని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేశారు.


గంభీరావుపేట: ఊరేగింపులో నృత్యాలు చేస్తున్న యువకులు


డ్రెస్‌కోడ్‌తో స్కూల్ అడ్డా యూత్ గణపతి శోభాయాత్రలో మహిళలు


ఎల్లారెడ్డిపేటలో..


ముస్తాబాద్‌లో..


ఎల్లారెడ్డిపేటలో..

ముసురుకున్న వర్షం

సిరిసిల్ల/వేములవాడ/రుద్రంగి/ఎల్లారెడ్డిపేట/వీర్నపల్లి: జిల్లాలో శుక్రవారం వర్షం ముసురుకుంది. అల్పపీడనం ప్రభావంతో వర్షం కురిసింది. ఉదయం 9 గంటలకు నమోదైన వర్షపాతం వివరాల ప్రకారం రుద్రంగిలో 2.6 మిల్లీమీటర్లు, చందుర్తిలో 3.0, వేములవాడ రూరల్‌లో 7.3, బోయినపల్లిలో 4.4, వీర్నపల్లిలో 5.1, ఎల్లారెడ్డిపేటలో 5.2, గంభీరావుపేటలో 0.7, ముస్తాబాద్‌లో 16.3, తంగళ్లపల్లిలో 7.2, ఇల్లంతకుంటలో 15.5 మిల్లీమీటర్ల వర్షం పడింది. సిరిసిల్ల, వేములవాడల్లోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వేములవాడలో మధ్యాహ్నం కురిసిన వర్షానికి పాపన్నచౌక్ నుంచి సెస్ ఆఫీసర్ వరకు నీరు నిలిచింది. ఫుట్‌పాత్ నిర్మాణం పనులు నిలిచిపోయాయి. రుద్రంగి మండలంలోని ఒర్రెలు ఉధృతంగా ప్రవహించాయి. రామకిష్టాపూర్ వాగు ప్రవాహంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఎల్లారెడ్డిపేటని ప్రధాన రహదారుల వెంట వరదనీరు ఉధృతంగా ప్రవహించింది. విద్యుత్ సరఫరా లేక మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో అంధకారం నెలకొంది. వీర్నపల్లి మండల కేంద్రంలో భారీ వర్షానికి రోడ్లు బురదమయమయ్యాయి. మండలంలోని మద్దిమల్ల, రంగంపేట, కంచర్ల, అడవిపదిర, గర్జనపల్లి, వన్‌పల్లి గ్రామాల్లో అధికంగా వర్షం కురిసింది.


వేములవాడ రోడ్లపై నిలిచిన వర్షపు నీరు


రుద్రంగిలో ప్రవహిస్తున్న రామకిష్టాపూర్ వాగు


ఎల్లారెడ్డిపేటలో..

'అర్హులకు అన్యాయం చేస్తారా?'

గంభీరావుపేట: అర్హులైన తమకు డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించకుండా అన్యాయం చేస్తారా మాకు న్యాయం చేయాలని దరఖాస్తుదారులు అధికారుల ముందు తమ గోడు వెల్లబోసుకున్నారు. మండల కేంద్రంలో డబుల్ బెడ్రూం ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారు శుక్రవారం భారీగా తహసీల్దార్ కార్యాలయానికి తరలివచ్చారు. అన్ని విధాలా తాము అర్హులైనప్పటికీ తమకు డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించలేదంటూ వాపోయారు. రెండు, మూడు జాబితాల్లో పేరున్నప్పటికీ తుదిజాబితాలో తమ పేరు రాలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని, డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇప్పించాలని తహసీల్దార్ భూపతికి విజ్ఞప్తి చేశారు. కాగా, లబ్ధిదారుల ఎంపికలో అర్హులకు అన్యాయం జరిగిందని, చాలా అవకతవకలు జరిగాయని, అర్హులందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్, జిల్లా మాల మహానాడు అధ్యక్షులు దోసల చంద్రం వేర్వేరు ప్రకటనల్లో అధికారులను డిమాండ్ చేశారు.

పవర్ కట్

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాజన్నపేట సబ్ స్టేషన్‌లో మరమ్మతు పనులు ఉన్నందున శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని సెస్ ఏఈ పృథ్వీధర్ తెలిపారు. మండలంలోని అల్మాస్‌పూర్, రాజన్నపేటలకు ఉదయం 10 నుంచి సాయంత్రం 3 గంటల వరకు కరెంటు సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

సమాచారం

పార్ట్‌టైమ్ లెక్చర్లు కావలెను

సిరిసిల్లఅర్బన్: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఇల్లంతకుంట, నర్మాలలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఖాళీలుగా ఉన్న పోస్టులకు 2023–24 విద్యా సంవత్సరంకు గాను పార్ట్‌టైమ్ బేసిస్‌లో బోధించేందుకు ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సమన్వయ అధికారి జాక్వలీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇల్లంతకుంట గురుకుల పాఠశాలలో మ్యాథ్స్, నర్మాలలో బోటనీ బోధించేందుకు అర్హత గల అభ్యర్థులు అక్టోబర్ 3 లోపు చిన్న బోనాలలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆయా సబ్జెక్ట్‌లలో పీజీ, బీఈడీ అర్హతలు కలిగి ఉండాలని, ఇంటర్వ్యూ, డెమో ఆధారంగా భర్తీ చేయబడుతుందని తెలిపారు.

రైతుల ఆర్థికాభివృద్ధికి కృషి

కోనరావుపేట: రైతుల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు కొలనూర్ సింగిల్‌విండో చైర్మన్ సంకినేని రాంమోహన్‌రావు అన్నారు. శుక్రవారం నిర్వహించిన సింగిల్‌విండో సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగిల్‌విండో పరిధిలో పది గ్రామాల్లో 2,971 మంది రైతులు సభ్యులుగా ఉన్నారన్నారు. రైతులకు అవసరమైన పంట రుణాలు సత్వరంగా అందిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి సింగిల్‌విండో ఆధ్వర్యంలో తోడ్పాటు అందిస్తున్నామన్నారు. రైతులకు అందుబాటులో యూరియా ఉండేలా చర్యలు తీసుకోవాలని సుంకరి లక్ష్మణ్, కచ్చకాయల పర్శరాములు అన్నారు. ధర్మారంలో గోదాం ఏర్పాటు చేయాలని వెంగళ వెంకన్న కోరారు. సింగిల్‌విండో పరిధిలో రూ.1.96 కోట్ల పంటరుణాలు అందించామన్నారు. సింగిల్‌విండో ఆధ్వర్యంలో అందిస్తున్న అన్ని రకాల సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విండో పరిధిలోని సభ్యుడు అల్లం దేవేందర్ మృతి చెందగా ఆయన భార్య లక్ష్మికి రూ.లక్ష బీమా చెక్కు అందజేశారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ కాశవేణి మహేశ్, డైరెక్టర్లు గరుగుల నాగిరెడ్డి, జవ్వాజి దేవయ్య, కాసారపు శ్రీనివాస్, ఇప్ప రాములు, ఉత్తెం అంజయ్య, సత్యనారాయణరావు, సర్పంచులు వెన్నమనేని వంశీకృష్ణరావు, కాదాసు అంజయ్య, ఎంపీటీసీ మల్లేశ్, సీఈవో గాజుల రాజేశం, రైతులు పాల్గొన్నారు.


కొలనూర్‌లో పరిహారం అందిస్తున్న చైర్మన్

మత్స్య కార్మికులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

ముస్తాబాద్: మత్స్య కార్మికులకు అండగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిలుస్తుందని ఎంపీపీ జనగామ శరత్‌రావు అన్నారు. మండలంలోని బందనకల్ ఊర చెరువులో శుక్రవారం చేప పిల్లలను వదిలిన అనంతరం ఆయన మాట్లాడారు. ముదిరాజ్, గంగపుత్రులను ఆదుకునేందుకు చెరువుల్లో చేపపిల్లలను వదులుతున్నట్లు తెలిపారు. ఉచిత చేప పిల్లల పంపిణీ పథకాన్ని మత్స్య కార్మికులు సద్వినియోగం చేసుకుని ఉపాధి పొందాలన్నారు. బందనకల్ చెరువులో ఉచితంగా 45 వేల పిల్లలను వదలడం జరిగిందన్నారు. జెడ్పీటీసీ నర్సయ్య, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, సర్పంచ్ వెంకటేశ్వరి, ఎంపీటీసీ రామచంద్రారెడ్డి, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వెంకటస్వామి, మత్స్య సహకార డైరెక్టర్ గాడిచెర్ల దేవయ్య, మత్స్యశాఖ ఏడీ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


చేప పిల్లలను వదులుతున్న ప్రజాప్రతినిధులు

రైతుల అభివృద్ధే లక్ష్యం

ఎల్లారెడ్డిపేట: రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనేది ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లక్ష్యమని సింగిల్‌విండో అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం సహకార సంఘం భవనంలో నిర్వహించిన మహాజనసభలో మాట్లాడారు. మే నుంచి ఆగస్టు నెలాఖరు వరకు ఆదాయ నివేదికలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఎల్లారెడ్డిపేట-సిరిసిల్ల ప్రధాన రహదారి వెంట ఉన్న సర్వేపల్లి గ్రామం వద్ద పెట్రోల్‌బంక్‌ను త్వరలోనే ప్రారంభించనున్నట్లు చెప్పారు. టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు సహకారంతో రైతులకు దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రుణాలు పొందిన రైతులు హఠాత్తుగా మరణిస్తే వారి దహన సంస్కారాల కోసం రూ.10వేల నగదును రైతుభరోసా కింద ఇచ్చేందుకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. వైస్‌చైర్మన్ జంగిడి సత్తయ్య, డైరెక్టర్లు నేవూరి వెంకట నరసింహారెడ్డి, దొమ్మాటి నర్సయ్య, గోగూరి ప్రభాకర్‌రెడ్డి, కస్తూరి రామచంద్రారెడ్డి, కనకట్ల సుధాకర్, కోనేటి ఎల్లయ్య, సతీశ్, ఎగదండి శ్రీనివాస్, లంబ సత్తయ్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కృష్ణారెడ్డి

జాతీయస్థాయిలో రాణించిన విద్యార్థులు



వేములవాడఅర్బన్: మండలంలోని రుద్రవరం హైస్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థులు కట్ట చరణ్, లింగంపల్లి హర్షవర్ధన్ జాతీయ ఆర్థిక అక్షరాస్యత పరీక్షలో రాణించారు. ఎంఈఓ బన్నాజీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రశంసాపత్రాలు అందించారు. సర్పంచ్ ఊరడి రాంరెడ్డి, హెడ్‌మాస్టర్ మాధవీలత, ఫౌండేషన్ ప్రతినిధులు శ్రుతి, ప్రాజెక్టు మేనేజర్ సఫీన్ అహ్మద్, మహేందర్, మహేశ్ ఉన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై సమాలోచనలు

వేములవాడ: నియోజకవర్గంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై అధికారులు చర్చించారు. స్థానిక తహసీల్దార్ ఆఫీస్‌లో ఆర్డీవో మధుసూదన్, డీఎస్పీ నాగేంద్రచారి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని 8 మండలాల పోలీస్, రెవెన్యూ అధికారులతో సమావేశమయ్యారు. ఎన్నికల నిర్వహణ, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై చర్చించారు.

ముప్పై పడకల ఆసుపత్రి మంజూరుపై హర్షం

ముస్తాబాద్: మండల ప్రజల ఎన్నో ఏళ్ల కల అయిన ముప్పై పడకల ఆసుపత్రి మంజూరుపై ఎంపీపీ జనగామ శరత్‌రావు హర్షం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ఉద్యమాలతోనే..

ముస్తాబాద్: కాంగ్రెస్ పార్టీ ఉద్యమాలతోనే ముస్తాబాద్‌లో ముప్పై పడకల ఆసుపత్రి మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు.

వృద్ధులకు వైద్య శిబిరం

బోయినపల్లి: మండలంలోని వెంకట్రావుపల్లి హైస్కూల్‌లో శుక్రవారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఎంఎల్‌ఎస్ రెడ్డి వైద్య బృందం వయో వృద్ధులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.

మిలాద్ ఉన్‌నబీ



తంగళ్లపల్లి: మిలాద్ ఉన్‌నబీ పురస్కరించుకుని తంగళ్లపల్లి మదీనా మజీద్ కమిటీ అధ్యక్షుడు మహ్మద్ హమీద్ ఆధ్వర్యంలో మండలంలోని మండెపల్లి ప్రభుత్వ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు



కోనరావుపేట: మండలం నిజామాబాద్‌లో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో సాంకేతిక, ఆర్థిక అక్షరాస్యతా కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ కేతిరెడ్డి అరుణ ఉపసర్పంచ్ మల్లేశం, రైతు సమన్వయ కోఆర్డినేటర్ రాజిరెడ్డి, ఐకేపీ డీపీఎం పద్మయ్య, ఏపీఎం లింగన్న, సీసీలు రేణుక, జనార్దన్, శోభారాణి పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

వీర్నపల్లి: మండలంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింట కాంగ్రెస్ నాయకులు పార్టీ మేనిఫెస్టోను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు.

సమస్యలు పరిష్కరించాలి

కోనరావుపేట: మండల కేంద్రంలో నిరవధిక సమ్మె చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి డిమాండ్ చేశారు. కోనరావుపేటలో సమ్మె చేస్తున్న కార్మికులకు సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2022 మార్చిలో జరిగిన బడ్జెట్ సమావేశాలలో కార్మికుల వేతనాలు పెంచుతున్నామని సీఎం కేసీఆర్ ప్రకటించారన్నారు. జీవో నెం, 8 ప్రకారం కార్మికులకు పెంచిన వేతనాలను ఏరియర్స్‌తో సహా చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను విడుదల చేయాలన్నారు. పాఠశాలలో వంట షెడ్లు నిర్మించి, వంట పాత్రలను అందించాలని కోరారు. కోడిగుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలన్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి

ఎల్లారెడ్డిపేట: మండలం రాచర్లతిమ్మాపూర్‌కు చెందిన కరికే బాబు పురుగుల మందుతాగి మృతి చెందగా, ఆ కుటుంబం రోడ్డున పడిందని బాధిత కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు.

ఎమ్మెల్యేను కలసిన ఎస్సై



వేములవాడ: ఎమ్మెల్యే రమేశ్‌బాబును రుద్రంగి ఎస్సై కొమురవెల్లి రాజేశ్ శుక్రవారం వేములవాడలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా శాంతి భద్రతల విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని, ఇందుకు తన సంపూర్ణ సహకారం అన్ని వేళలా వుంటుందని ఎమ్మెల్యే సూచించారు.

రైతుల అభివృద్ధికి కృషి

తంగళ్లపల్లి: రైతుల అభివృద్ధి కొరకు కృషిచేస్తున్నామని నేరెళ్ల సింగిల్‌విండో చైర్మన్ కోడూరి భాస్కర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం జిల్లెల్లలో నిర్వహించిన మహాజనసభలో ఆయన మాట్లాడారు. నేరెళ్ల సింగిల్‌విండో కొరకు మూడెకరాల భూమిని కేటాయించారని గుర్తుచేశారు. అనంతరం నూతనంగా నిర్మించిన గోదాంను సెస్ చైర్మన్ చిక్కాల రామారావుతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ పడిగెల మానస, వైస్‌ఎంపీపీ జంగిటి అంజయ్య, ఏఎంసీ చైర్మన్ పూసపెల్లి సరస్వతి, సిరిసిల్ల సింగిల్‌విండో చైర్మన్ బండి దేవదాస్‌గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ బైరి రమేశ్, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

ప్రవాస్ యోజన

వేములవాడరూరల్: వేములవాడలో ప్రవాస్ యోజన కార్యక్రమాన్ని వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు జక్కుల తిరుపతి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, ప్రవాస్ యోజన కార్యక్రమ ఇన్‌చార్జి గంగరాజు పాల్గొని మాట్లాడారు. వేములవాడ రూరల్ మండల ప్రధాన కార్యదర్శిగా బూరుగుపల్లి పరమేష్, ఉపాధ్యక్షుడుగా ఆది జలందర్, సోషల్ మీడియా కన్వీనర్‌గా చింతకుంట గౌతమ్‌ను నియమించారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరిస్తాం

- ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్

సిరిసిల్లటౌన్: అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బి.వినోద్‌కుమార్ పేర్కొన్నారు. నెల రోజుల క్రితం సమ్మె నోటీస్ ఇచ్చి నిరవధిక సమ్మెకు దిగిన అంగన్‌వాడీ కార్యకర్తల జేఏసీ ప్రతినిధులు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో వినోద్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందించారు. నాయకులు ఎండీ యూసుఫ్, నరసింహ, టేకుమల్ల సమ్మయ్య, ఎం.సాయి ఈశ్వరి, నందూరి కర్ణకుమారి, కల్లూరి చందన, డి.రజిత, పారిజాన్, రజిత, పద్మ ఉన్నారు.


వినోద్‌కుమార్‌కు వినతిపత్రం ఇస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

ఈకేవైసీ నమోదుకు క్యూ

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రేషన్ దుకాణాల వద్ద శుక్రవారం జనం బారులు తీరారు. రేషన్ దుకాణాల్లో ఉన్న సాంకేతికతను అందుబాటులోకి తెచ్చి ఇప్పటికే ఈ ప్రక్రియను డీలర్లతో ప్రారంభించడం జరిగిందని తహసీల్దార్ రాంచందర్ తెలిపారు. అయితే చివరి తేదిని ఇంకా ప్రకటించలేదని సివిల్ సప్లయి డీటీ నవీన్ తెలిపారు.

వేములవాడ: ప్రభుత్వం రేషన్ కార్డు హోల్డర్లకు తప్పనిసరి కేవైసీ చేయించుకోవాలని రూల్ విధించడంతో జనం పెద్ద ఎత్తున మీ–సేవా కేంద్రాల వద్దకు చేరుకుంటున్నారు. ఉదయం 7 వరకు కేంద్రాలకు చేరుకుని ఇలా క్యూ కడుతున్నారు. ఈ క్రమంలో విద్యుత్ సరఫరాలో, ఆన్‌లైన్ సేవలకు అంతరాయం ఏర్పడుతుండటంతో జనం కేవైసీ చేయించుకునేందుకు ఇబ్బందులు పడుతున్నట్లు చెబుతున్నారు. ప్రభుత్వం మరిన్ని కేంద్రాలను ఏర్పాటు చేయాలని జనం కోరుతున్నారు.

